# సాంఘిక శాస్త్రం

# నినాదములు

## పదవ తరగతి

## తెలుగు మీడియం

## సాంఘిక శాస్త్రం సమున్నతం

**FOR LATEST UPDATES IN SOCIAL STUDIES LOG ON TO**

https://www.bestsocialteacher.com/

Don’t upload these files in any other websites


**KSV KRISHNA REDDY,**

**GHM, ZPHS, GANTI, EGDt.**

**ADMIN : BEST SOCIAL TEACHER WHATSAAP GROUP**

**9492146689**




## సాంఘిక శాస్త్రంలో ఆరవ విద్యా ప్రమాణము (AS6)

### ప్రశంస/అభినందన – సున్నితత్వం

ఈ విద్యాప్రమాణ ప్రధాన ఉద్దేశ్యం పార్శ్య బోధన ద్వారా పిల్లల్లో "తోటి వారితో కలిసి పనిచేయడం, ఇతరుల అబిప్రాయాలను గౌరవించదం, స్వేచ్ఛగా ప్రశ్నించడం, అవసరమైనవారికి సహాయపడటం వంటి లక్షణాలు, వైఖరులు అలవర్చడం.

ఈ విద్యా ప్రమాణాన్ని విద్యార్థులలో పెంపొందించడానికి పిల్లలచే నినాదాలు వ్రాయించడం, పోస్టర్లు తయారీ, కరపత్రాల తయారీ, వివిధ సమస్యలపై పత్రికలకు అధికారులకు లేఖలు రాయడం వంటి ప్రక్రియలు చేపట్టవచ్చు.

పబ్లిక్ పరీక్షలలో ఈ ప్రమాణాన్ని ప్రశ్నించడానికి ఎక్కువగా అడుగుతున్న ప్రశ్నలు లఘు సమాధాన, స్వల్ప సమాధాన ప్రశ్నలు.

**ఉదాహరణకు:** (గత పబ్లిక్ పరీక్షలలో అడిగిన ప్రశ్నలు)

1. బాలికా విద్య ఆవశ్యకతను తెలుపుతూ రెండు నినాదములు వ్రాయండి.
2. పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించడానికి రెండు నినాదాలు వ్రాయండి
3. నీటి సంరక్షణ గూర్చి రెండు నినాదాలు వ్రాయండి.
4. జనాభా పెరుగుదల నియంత్రణ గురించి రెండు నినాదాలు వ్రాయండి.
5. వ్యవసాయ ఆవశ్యకత పై రెండు నినాదాలు వ్రాయండి.
6. ఆహార పదార్థాల వృధాను నిరసిస్తూ ఆహార భద్రత గూర్చి రెండు నినాదాలు వ్రాయండి. https://www.bestsocialteacher.com/
7. శాంతి ఆవశ్యకతను తెలుపుతూ రెండు నినాదాలు వ్రాయండి.
8. యుద్ధాలను నిరోధించుటకు రెండు నినాదములు వ్రాయండి.

పై ప్రశ్నలను అనుసరించి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేటట్లు పబ్లిక్ పరీక్షలలో AS6 విభాగంలో ప్రశ్నించే అవకాశం ఉన్న వివిధ పార్శ్య పుస్తకంలోని భావనలపై నినాదములు రూపొందించుట జరిగినది. ఇవి మేము రూపొందించిన కొన్ని నినాదములు. విద్యార్థులు ఇవే రాయాలనే నియమం లేదు. వారికి నచ్చిన నినాదములు వ్రాయవచ్చు. మీ ఉపాధ్యాయుని సహకారంతో మీరు మరిన్ని సులభమైన నినాదములు వ్రాయవచ్చు. ఒక్కొక్క భావనకూ కనీసం రెండు నినాదములు చదవండి. ఆల్ ద బెస్ట్.

*Don't upload these files in any other websites*

**KSV KRISHNA REDDY,**
**GHM, ZPHS, GANTI, EGDt.**
**ADMIN : BEST SOCIAL TEACHER WHATSAAP GROUP**
**9492146689**

# పేపరు -1

# వనరుల అభివృద్ధి సమానత

https://www.bestsocialteacher.com/

## 10.2 అభివృద్ధి భావనలు

### బాలికా విద్య పై నినాదాలు

ఆడపిల్ల చదువు
అవనికి వెలుగు

మగపిల్లల చదువు ఆదాయానికి పరిమితం
ఆడపిల్ల చదువు జాతికి అంకితం

అమ్మాయిలను చదివిద్దాం
లింగ వివక్ష తగ్గిద్దాం

బాలికా విద్య
ప్రజలందరి బాధ్యత

అమ్మాయిల చదువు
అభివృద్ధికి చిరునామా

https://www.bestsocialteacher.com/

## 10.3 ఉత్పత్తి, ఉపాధి

### ఉపాధి అవకాశాలను పెంచుటకై నినాదాలు

బ్యాంకుల ద్వారా రుణాలు !
స్వయం ఉపాధికి సోపానాలు !!

అవస్థాపనా సౌకర్యాలు కల్పిద్దాం !
అల్ప ఉపాధిని తగ్గిద్దాం !!

పరిశ్రమలు స్థాపిద్దాం!
పదిమందికి పని చూపిద్దాం!!

స్వయం ఉపాధిని ప్రోత్సహిద్దాం !
నిరుద్యోగ సమస్యని నిర్మూలిద్దాం !!

# 10.4 భారతదేశ శీతోష్ణస్థితి

## గ్లోబల్ వార్మింగ్ తగ్గించడం పై నినాదాలు

చెట్లు నాటుదాం! -భూతాపాన్ని తగ్గిద్దాం!!
గ్లోబల్ వార్మింగ్ కాదిది గ్లోబల్ వార్నింగ్ !

భూగోళం వేడెక్కడం మన సమస్య
పరిష్కారం కూడా మన చేతుల్లోనే !

అడవులను నరకద్దు-
భూమిని అగ్నిగోళం చెయ్యద్దు

శిలాజ ఇంధన వినియోగం తగ్గిద్దాం
పర్యావరణ కాలుష్యాన్ని పరిమితం చేద్దాం

పచ్చని చెట్టు !
ప్రగతికి మెట్టు !!

ఎక్కువైతే భూతాపం
మనం పొందాలి పశ్చాత్తాపం

హారిత వనాలను పెంచుదాం !
హరిత గృహ వాయు ప్రభావం తగ్గిద్దాం !!

వేడికి మంచు కరిగితే
ముంచుతుంది ఉన్న కొంచెం భూభాగాన్ని !

పర్యావరణ పరిరక్షణ
భవితకి సురక్షణ

పర్యావరణాన్ని రక్షిద్దాం
భూతాపాన్ని తగ్గిద్దాం

ప్లాస్టిక్ నిర్మూలన
పర్యావరణ పరిరక్షణకి తొలి మెట్టు

పర్యావరణాన్ని కాపాడదాం
జీవిత కాలాన్ని పెంచుకుందాం

నేల ,నీరు, గాలి ప్రకృతి ఇచిన వరాలు
పాడు చేస్తే తీరవు మన అవసరాలు

ప్రకృతి, పర్యావరణం
జీవకోటికి తక్షణ అవసరం !

https://www.bestsocialteacher.com/

## 10.5 భారతదేశ నదులు, నీటి వనరులు

### భూగర్భ జలాల పరిరక్షణ పై నినాదాలు

ఇంకుడు గుంటలు తవ్విద్దాం
వర్షపు నీటిని ఒడిసిపడదాం !!

భూగర్భజలాలు ఉమ్మడి వనరు
వృధాగా తోడేస్తే కొన్నాళ్ళకి కరువు

నీటి పొదుపు
భవితకి మదుపు

శృతి మించిన నీటి వాడకం
రాబోయే తరాలకి కరువు కారకం

భూగర్భ జల మట్టం పెంచుదాం !
మంచి దిగుబడి సాధిద్దాం

సామాజిక వనాలు పెంచుదాం !
భూగర్భ జలాలని కాపాడుదాం !!

భూగర్భ జలాలు ప్రకృతి సహజ వనరులు
దీని పై ఉండకూడదు యాజమాన్య హక్కులు

ఇంటింటా ఇంకుడుగుంట
భవిష్యత్తుకి నిశ్చింత

మనం పొదుపు చేసే ప్రతి నీటి చుక్కా
ముందు తరాలకి నువ్వందించే కానుక .

నీటి వృధా అరికట్టండి
పొదుపు కి శ్రీకారం చుట్టండి

https://www.bestsocialteacher.com/

## 10.6 ప్రజలు

### జనాభా పెరుగుదల వలన వచ్చే పరిణామాలపై నినాదాలు

అధిక జనాభా పెరుగుదల !
తలసరి ఆదాయం తరుగుదల !!

అధిక జనాభా –
అనర్ధాలకి మూలం

అధిక జనాభా తగ్గిద్దాం !
అందరి అవసరాలూ తీరేలా చూద్దాం !!

తక్కువ జనాభా
ఎక్కువ జీవన ప్రమాణ స్థాయి

లింగ నిష్పత్తి లో ఎక్కువ తేడా !
సమాజం పై దుష్ఫలితాలు చాలా !!

చిన్న కుటుంబం
చింత లేని కుటుంబం

మూఢ నమ్మకాలు వదిలిపెడదాం !
కుటుంబ నియంత్రణ పాటిద్దాం

చిన్న వయసులో వివాహం !
అధిక సంతానానికి అవకాశం !!

## 10.10 ప్రపంచీకరణ

### ప్రపంచీకరణ ప్రభావం

వసుధైక కుటుంబం
ప్రపంచీకరణ తోనే సాధ్యం

ప్రపంచీకరణ
విదేశీ వ్యాపార సరళీకరణ

సంపన్నులకు వరం !
చిన్న ఉత్పత్తి దారులకు భారం !!

బహుళజాతి సంస్థలు
ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు

## 10.11 ఆహార భద్రత పై నినాదాలు

అందరికీ ఆహారం
అందరికీ ఆరోగ్యం

కనీస మద్దతు ధర నిర్ణయం
ప్రభుత్వ కనీస బాధ్యత !

ఆహార లభ్యతే
ఆహార భద్రత

ప్రజా పంపిణీ వ్యవస్థ
ప్రజారోగ్యానికి భరోశా !

చౌకధరల దుకాణాలు
ఆహార భద్రతకు సోపానాలు

రైతన్నను ప్రోత్సహిద్దాం !
ఆహరోత్పత్తిని పెంచుదాం !!

https://www.bestsocialteacher.com/

## 10. 12 సామాజిక ఉద్యమాలపై రెండు నినాదాలు

ప్రశ్నించే తత్వం
ఉద్యమాలకి ఊపిరి ( ఊతం )

జనచైతన్యం రావాలి -
సామాజిక ఉద్యమాలలో పాలు పంచుకోవాలి !

సామాజిక ఉద్యమాలు
అభివృద్ధికి ప్రేరకాలు !

అసంతృప్తి ,అణచివేతపై తిరుగుబాట్లు
సామాజిక ఉద్యమాలకి మూల కారణాలు

*Our sincere thanks to Smt. D. V. Prabha for her kind supervision in preparing these slogans.*

# పేపరు – 2

# సమకాలీన

https://www.bestsocialteacher.com/

# ప్రపంచం -

# భారతదేశం

## యుద్ధాల నివారణ – ప్రపంచ శాంతి పై నినాదాలు

యుద్ధం సృష్టిస్తుంది మారణ హోమం !
అందుకే కావాలి శాంతి మన నినాదం

యుద్ధం వద్దు
శాంతి ముద్దు

యుద్ధం పిచ్చివాడి చేతిలో రాయి
శాంతి మేధావుల ప్రగాఢ కోరిక

యుద్ధాలను వీటో చేద్దాం
ప్రపంచశాంతికి పట్టం కడదాం

యుద్ధాలకి వీడుకోలు
శాంతికి స్వాగతం

యుద్ధమంటే ద్వేషం
శాంతి అంటే ప్రేమ

ఆయుధాలు వద్దు
అభివృద్ధి ముద్దు

ఆయుధ పోటీకి కాదు
అందరి అభివృద్ధికి మన వోటు !

https://www.bestsocialteacher.com/

## ఎన్నికలు -వోటు హక్కు వినియోగం పై నినాదాలు

పౌరుల క్రియాశీలక పాత్ర
ప్రజాస్వామ్యానికి వెన్నెముక

ప్రజల ప్రేక్షక పాత్ర
ప్రజాస్వామ్యానికి పెనుముప్పు

మంచి నాయకులను ఎన్నుకుందాం
వోటు హక్కు కి విలువని ఇద్దాం

ఎన్నికలు అంటే
ప్రజాభిప్రాయానికి చట్టబద్ధత

ప్రజాస్వామ్యం
పాలనలో ప్రజలందరి భాగ స్వామ్యం

## దేశ భక్తి పై నినాదాలు

స్వదేశాన్ని ప్రేమిద్దాం
ఇతరదేశాలను గౌరవిద్దాం

మనమంతా సోదరులం
ఇతర దేశ పౌరులూ మన సోదరులే !

మన దేశాన్ని గౌరవించడం
మనల్ని మనం గౌరవించుకోవడమే

దేశభక్తి కలిగి ఉండడం
పౌరుడిగా మన ప్రధమ కర్తవ్యం !

కుల మత విద్వేషాలు వీడండి .
మాతృదేశాన్ని ప్రేమించండి -

# BEST SOCIAL TEACHER WHATSAPP GROUP

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు నియమాలు

- పాఠశాల సమయంలో బెస్ట్ సోషల్ టీచర్ గ్రూపులో పోస్టులు చేయరాదు.
- గ్రూపులో వ్యక్తిగత చాటింగ్ చేయరాదు. అసంబద్ధ స్టిక్కర్లు పంపరాదు. (మీరు వ్యక్తిగత సెలవులో ఉన్నప్పటికీ పాఠశాల పనివేళలలో గ్రూపులో పోస్టింగ్స్ చేయరాదు)
- మన గ్రూపు సాంఘిక శాస్త్ర విషయచర్చకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో మాత్రమే ఏర్పరచబడినది. ఇతర సబ్జక్టులవారిని చేర్చమని కోరరాదు. చేర్చరాదు.
- గ్రూపులో చేరదలచుకున్నవారు అడ్మిన్ వాట్సాప్ నెంబరుకు మాత్రమే తమ వివరములను (పేరు, పనిచేసే పాఠశాల, మండలం, జిల్లా) వాట్సాప్ సందేశం రూపంలో పంపవలెను. గ్రూపులో యాడింగ్ రిక్వెస్టు పంపరాదు. ఉపాధ్యాయినిలను వారి వ్యక్తిగత సమ్మతి లేకుండా గ్రూపులో చేర్చలేము.
- అడ్మిన్ నెంబరు 9492146689 ను మీ ఫోన్ కాంటాక్ట్ లలో సేవ్ చేసుకొనవలెను. (ముఖ్యమైన సందేశములు మీకు వ్యక్తిగతంగా పంపే నిమిత్తం.)
- గ్రూపు సభ్యులందరూ తాము సబ్జక్టులో తయారు చేసిన లేదా సేకరించిన అంశములను గ్రూపు సభ్యులతో పంచుకోవాలి. కేవలం స్వీకర్తలుగా ఉండరాదు.
- గుడ్మార్నింగ్, పండుగ శుభాకాంక్షలు, వ్యక్తిగత ఫోటోలు వంటివి గ్రూపులో పంపరాదు.
- వ్యక్తిగత దూషణలకు దిగరాదు. వ్యర్ధ వాదనలు చేయరాదు.
- మీవంతుగా సబ్జెక్టు పరంగా మీ పాఠశాలలో చేసిన ఏ విషయమునైననూ పంచవచ్చు.
- సబ్జెక్టు విషయములు తప్ప ఇతర విషయములు ఏవీ పోస్టు చేయరాదు.
- యూనియన్ మెసేజ్లు, అడ్వర్టైజ్ మెంట్లు, మూఢనమ్మకాలు గ్రూపులో పంచరాదు.
- సబ్జెక్టు సందేహములు మాత్రమే పోస్టు చేయవలెను. సబ్జక్టులో సందేహములను నిష్ణాతులైన సభ్యులెవరైనా నివృత్తి చేయవచ్చు. కేవలం అడ్మిన్ మాత్రమే స్పందించాల్సిన పనిలేదు.
- వివిధ మతాలు, కులాలు, రాజకీయ పార్టీలను కించపరిచేలా మరియు ప్రభుత్వ విధానాలను, నాయకులను విమర్శిస్తూ సందేశాలు, వ్యాఖ్యలు చేయరాదు. ఇతరులు పంపే ఫార్వార్డింగ్ మెసేజ్లు సరైనవో కావో తెలియకుండా మన గ్రూపులో ఫార్వార్డ్ చేయరాదు.
- సబ్జెక్టుకు సంబంధించి మీరు గ్రూపులో షేర్ చేసే ప్రతీ ఫోటోకు, వీడియోకు వివరణ చేర్చవలెను.
- గ్రూపు నియమాలు పాటించని వారిని వెంటనే తొలగించుట జరుగును. దీనిపై అడ్మిన్ దే తుది నిర్ణయం. మీరు వాట్సాప్ నెంబరు మార్చుకున్నప్పుడు, గ్రూపును విడిచేటప్పుడు అడ్మిన్ కు తెలియపరచవలెను. లేనట్లయితే మరళా చేర్చే అవకాశాన్ని కోల్పోతారు. పదవీ విరమణ పొందే వారు అడ్మిన్ కు తెలియపరిచి వైదొలగాలి. మరళా చేర్చకుండా ఉండేందుకు.

https://www.bestsocialteacher.com/

FOR LATEST UPDATES IN SOCIAL STUDIES JOIN IN

**BEST SOCIAL TEACHER**

**WHATSAPP GROUP**

TO JOIN IN GROUP SEND YOUR DETAILS TO

**GROUP ADMIN**

**KSV KRISHNA REDDY, GHM,**

**ZPHS, GANTI, EAST GODAVARI**

**ADMIN NO. 9492146689.**

సాంఘిక శాస్త్రం సమున్నతం

